జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉళ్ల స్టాఫ్ రిపోర్టర్, విమోచకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ శనివారం 7 నవంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1/-

RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం, ఋతువు: శరద్ ఋతువు, అయనం: దక్షిణాయణం, విశేషం: మాస శివరాత్రిసూర్యోదయం: 6.02 , సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 4.57 చంద్రాస్తమయం: 4.06 తిథి: బహుళ తదియ ఉ. 10.22 వరకు, తదుపరి చవితి నక్షత్రం: విశాఖ ఉ. 6.00 వరకు, తదుపరి స్వాతి యోగం: ప్రీతి తె. 4.32 వరకు, తదుపరి ఆయుష్మాన్ కరణం: వణిజ ఉ. 10.22 వరకు, తదుపరి భద్ర రా. 10.24 వరకు, తదుపరి శకుని

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



దీపావళి ధమాకా

కామారెడ్డి పోలీసుల పక్కా నిఘా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి)దీపావళి వచ్చిందంటే చాలు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఒకటే హడావుడి జిల్లా అంతటా ఇళ్లన్నీ దీపాల వెలుగులతో కళకళ లాడిపోతాయి. ప్రతి ఒక్కరూ షాపింగ్‌లు, పిండి వంటలు, ఊళ్లకు వెళ్లే ప్రయాణాల హడావుడిలో మునిగిపోతారు. సరిగ్గా మన పండుగ సంతోషం పీక్స్‌లో ఉన్నప్పుడే, మన ప్రమేయం లేకుండా సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చే సైలెంట్ కిలర్స్ కొందరు పొంచి ఉంటారు.వాళ్లే 'కంత్రీ దొంగలు'ఊళ్లకు వెళ్లే క్రమంలో మనం చేసే చిన్న చిన్న అజాగ్రత్తలను ఆసరాగా చేసుకుని వారే మన ఇంటి యజమానులుగా సీన్ లోకి ఎంట్రీ ఇస్తారు. అందుకే ఈ దీపావళికి మన ఇల్లు ఒక అజేయమైన బాహుబలి కోటలా మారాలి. దొంగలు మన ఇంటి వైపు చూడాలంటేనే వణికిపోయేలా పక్కా మాస్ ప్లానింగ్ ఉండాల్సిందే.ఇంటి భద్రత విషయానికి వస్తే మొదటగా గుర్తొచ్చేది డోర్ లాకింగ్ సిస్టమ్. "ఒక్కసారి లాక్ పడితే... ఆ తాళం కీ లేకుండా తెరిచే ప్రసక్తే లేదు, ఇలాంటి నాణ్యమైన సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌లు లేదా డిజిటల్ స్మార్ట్ లాక్స్ వేయాలి. ఇక ఇంటి చుట్టూ స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అయ్యే సీసీ కెమెరాలు అమరిస్తే, మీరు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా మీ ఇంటిని అచ్చట నుండే పర్యవేక్షణ చేయవచ్చు. "ఇంటి ముందు ఎత్తైన బాగములో సీసీ కెమెరా అగుపడేల ఉంటే దొంగలకైనా, కంత్రీలకైనా విజువల్స్ పక్కా రికార్డ్ అవుతున్నాయనేల హెచ్చరిక వెళ్లాల్సిందే. ఒకవేళ దొంగలు తెలివితో కరెంట్ సరఫరా ఆపాలనుకున్న కెమెరాలు ఆగకుండా ఇన్వర్టర్ కనెక్షన్ ఉండెలా చూసుకోవాలి. సీసీ కెమెరానే మా ధైర్యం అనే భయం లేని భరోసా రావాలి.

చిన్నమల్లారెడ్డిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

లబ్ధిదారురాలు వడ్ల సౌజన్య ఇంటికి ముగ్గు మార్కౌట్

8వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా గ్రామ పాలకవర్గం ముందడుగు వేసింది. గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు వడ్ల సౌజన్య ఇంటి నిర్మాణానికి సంబంధించి ముగ్గు మార్కౌట్ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని లబ్ధిదారురాలికి సూచించారు. పునాదుల నుంచి గోడలు, బీమ్‌లు, స్లాబ్ నిర్మాణం వరకు నాణ్యమైన సామగ్రిని వినియోగిస్తూ సాంకేతిక సూచనల మేరకు పనులు చేపట్టాలని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దీత సమయంలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదు

ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలు నిర్వహించాలి

సూపర్వైజర్ పద్మజ అంగన్వాడీ కేంద్రలపై ప్రత్యేక దృష్టి..

చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

కామారెడ్డి రూరల్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా అంగన్వాడీ కేంద్రంతో పాటు చిన్నమల్లారెడ్డి, క్యాసంపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ పద్మజ గురువారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక పర్యవేక్షణ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న అన్నప్రాసన, శ్రీమంతం కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారి ఎదుగుదలను పరిశీలించారు. పిల్లల్లో ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య విషయంలో అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.



నేర నియంత్రణ, కేసుల పరిష్కారంలో సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06(ప్రజా జ్యోతి)

ప్రతి అధికారి పోలీస్ శాఖ ప్రతిష్ఠ పెంపొందించేలా విధులు నిర్వహించాలి.సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ ద్వారా కేసుల దర్యాప్తు పురోగతిపై స్వయంగా పరిశీలన.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు బాధితులకు సత్వర న్యాయం అందించాలి.దీర్ఘకాలిక పెండింగ్, మిస్సింగ్ కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి.జైలు నుంచి విడుదలైన వ్యక్తుల పర్యవేక్షణ వ్యవస్థే పకడ్బందీగా అమలుపై అధికారులకు దిశానిర్దేశం.జూదం, పేకాట నిర్మూలనకు 4 ప్రత్యేక బృందాలతో 24/7 నిఘా -- జూదం ఆడినా, నిర్వహించినా కఠిన చర్యలు తప్పవు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణ. ప్రజానుకూల పోలీసింగ్‌కు ప్రాధాన్యత. జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర,కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే అంశాలపై సమగ్రంగా సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

VB-G RAM G పనులతో పెరుగుతున్న గ్రామీణ ఉపాధి అవకాశాలు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట మండలంనీ భవానిపేట గ్రామంలో VB-G RAM G పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయి. గ్రామంలో చెరువుల పూడికతీత, భూసార అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనులను ఉపాధి హామీ కూలీలతో చేపడుతున్నారు.వర్షపు నీరు వృథా కాకుండా భూమిలో ఇంకేలా చర్యలు చేపడుతూ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పనుల ద్వారా స్థానిక కూలీలకు ఉపాధి లభించడంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా దోహదపడుతోంది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొంటున్నారు.

విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ స్పష్టతనివ్వాలి.



బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమ నేత సాలూర ఇల్తెపు గంగారం.

బోధన్ : ఎలినో ప్రభావంతో వర్ష బావ పరిస్థితుల వలన ప్రభుత్వం మరియు అధికారులు వరికి బదులుగా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని అవగాహన కల్పిస్తున్న సందర్భంగా విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టతను ఇవ్వాలని అప్పుడే రైతు ఎన్ని ఎకరాలు సాగు చేయాలో ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు ఉంటాయని సాలూర మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉద్యమ నేత ఇల్తెపు గంగారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రైతు వారిగా మండల కేంద్రంలోని రైతు వేదికలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులే రైతుకు విద్యుత్ సరఫరా చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శలు చేస్తూ వచ్చిన వీడియోలు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు.ఈ సందర్భం విద్యుత్ సరఫరా విషయంపై రైతులు ప్రభుత్వాన్ని ఏ విధంగా నమ్మాలో అర్థం కావడం లేదని విమర్శలు చేశారు.ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారుల ఇండ్లలో ఏసీలు,ఫ్రిజ్జులు,ఇతరత్రా విద్యుత్ సామాగ్రిని బందు చేసుకొని రైతులకు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పంటలు సాగు చేసే విషయంలో ఆంక్షలు విధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవా చేశారు.చిన్న సన్నకారు రైతుల ధాన్యం రోడ్లపైనే మగ్గుతుందని,దళారులు పెద్ద రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్న సందర్భం కళ్లకు కట్టుతుందన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఆర్భాటాలకు కాకుండా చిన్న సన్నకారు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చట్ట చేపట్టడానికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో సాలూర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చందూర్ సాయిరెడ్డి,నాయకులు ముత్యాల దత్తాద్రి,కన్నె పోశెట్టి,ఎల్మ దతాద్రి లు ఉన్నారు.

నవంబర్ 5న తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు





క్రీడాకారులకు వసతి సౌకర్యాల ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

బోధన్:నవంబర్ 5 న తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు వేడుకల నేపథ్యంలో నిజామాబాద్‌కు విచ్చేయనున్న వివిధ జిల్లాలు , యూనిట్లకు చెందిన పోలీస్ క్రీడాకారులకు అవసరమైన వసతి సౌకర్యాల ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, ఐ.పి.యస్, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జానకంపేటలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించి , క్రీడాకారుల బస కోసం చేపడుతున్న ఏర్పాట్లను నేడు ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతి గదులు , తాగునీరు , పారిశుద్ధ్యం , విద్యుత్ , మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఆతిథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని , ప్రతి విభాగానికి ప్రత్యేక బాధ్యతలు కేటాయించి సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. 5న తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సమగ్ర ఏర్పాట్లు చేస్తోందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీ శ్రీనివాస్ , సి.టి.సి ఎ.సి.పి రాజశేఖర్ , బోధన్ రూరల్ సీఐ విజయబాబు , రుద్రూర్ సీఐ శ్రీ కృష్ణ , బోధన్ ఎస్సైఓ వెంకట నారాయణ , ఏడపల్లి ఎస్సై శ్రీమతి రమ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 6 లింగంపేట: మండలంలోని భవానిపేట గ్రామంలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాగు మరియు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని భూగర్భ జలాల పెంపునకు ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల సురేందర్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట: మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులైన పేదలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇతర పార్టీలకు చెందిన అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతోందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కూడా న్యాయం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు -- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట: ప్రతి ఒక్కరి జీవితంలో విద్య అత్యంత విలువైన సంపద అని, బంగారం, డబ్బును దొంగిలించే అవకాశం ఉన్నప్పటికీ విద్యను ఎవరూ దొంగిలించలేరని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.లింగంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం రాత్రి నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలి



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట మండలంనీ శెట్టిపల్లి పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ రంజిత్ గౌడ్‌ను కలిసి రైతులకు సకాలంలో పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన బ్యాంక్ మేనేజర్ రైతులకు త్వరితగతిన రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, ఫీల్డ్ ఆఫీసర్, సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట్ మండలం పోతాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, స్థానిక డైరెక్టర్ ఆకుల లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పోతాయిపల్లిలోని వారి నివాసానికి వెళ్లి, ఆకుల లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ పొట్టోళ్ల రాజయ్య కుటుంబానికి చెందిన, పుష్పలత చిన్న కుమార్తె, అరగొండ గ్రామానికి చెందిన యువ నాయకుడు నరేందర్ సోదరి ఎంగేజ్‌మెంట్ వేడుకకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారితో పాటు స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ పాలకవర్గం తొలి కార్యాచరణ సమావేశం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట: మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఫూజూ) ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం చైర్మన్ మణిగిరి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి కార్యక్రమాలు, రైతులకు అందించే సేవల విస్తరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీఈఓ తదితరులు పాల్గొన్నారు. సంఘం బలపడేందుకు, సభ్యులకు మెరుగైన సేవలు అందించడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన వివిధ సంస్కరణలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

చిన్నమల్లారెడ్డిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

లబ్ధిదారురాలు వడ్ల సౌజన్య ఇంటికి ముగ్గు మార్కౌట్

8వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా గ్రామ పాలకవర్గం ముందడుగు వేసింది. గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు వడ్ల సౌజన్య ఇంటి నిర్మాణానికి సంబంధించి ముగ్గు మార్కౌట్ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని లబ్ధిదారురాలికి సూచించారు. పునాదుల నుంచి గోడలు, బీమ్‌లు, స్లాబ్ నిర్మాణం వరకు నాణ్యమైన సామగ్రిని వినియోగిస్తూ సాంకేతిక సూచనల మేరకు పనులు చేపట్టాలని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత సమయంలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని 8వ వార్డులో వి.బి.జి. రామ్ జీ నిధుల కింద మంజూరైన రూ.2 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలో మురుగునీటి సమస్యను నివారించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో



అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని



ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగౌని లక్ష్మీ రాజ గౌడ్, గ్రామ పెద్ద వడ్ల చంద్రకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గట్టగోని రామగౌడ్, కృష్ణాజీగారి ఆనంద్ రావు, కమ్మరి సిద్ధ రాములు, బత్తుల కిషన్, అన్నుల గంగయ్య, వార్డు సభ్యులు కమ్మరి స్వామి, చంద్రశేఖర్, భార్గవి తదితరులు పాల్గొన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గ్రామ పాలకవర్గం తెలిపింది.

ఇందల్వాయి లక్ష్మీనరసింహ ఆలయంలో దొంగల బీభత్సం.. గర్భగుడి తాళాలు పగలగొట్టి చోరీ

ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) నవంబర్. 6 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయంలోకి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు గర్భగుడి తాళాలను పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. రోజువారీగా ఆలయంలో పనిచేసే గంగారం శుక్రవారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకుని చూడగా గర్భగుడి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించాడు. వెంటనే కుల పెద్దమనిషి తుమ్మల సత్తయ్యకు సమాచారం అందించడంతో ఆయన ఆలయానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆలయంలో దొంగతనం జరిగిన విషయాన్ని ఇందల్వాయి ఎస్సై బి సుమలతకు ఫోన్ ద్వారా తెలియజేశారు. సమాచారం అందుకున్న ఎస్సై సుమలత పోలీసు సిబ్బందితో కలిసి ఆలయానికి చేరుకుని




పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలను సేకరించారు. అనంతరం కుల పెద్దమనుషులను పిలిపించి ఆలయంలో జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి కూడా ఆరా తీశారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం దర్యాప్తునకు ప్రతికూలంగా మారిందని



ఎస్సై పేర్కొన్నారు. పోలీసులు ఆలయ పెద్దమనుషుల సమక్షంలో ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సుమలత తెలిపారు. ఆలయంలో చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం వి.బి.-రామ్ (జి) పథకం కింద రూ.25 లక్షల 25 వేల నిధులు విడుదల చేసినట్లు మండల బీజేపీ నాయకులు తెలిపారు.



ప్రజాజ్యోతి, ఏర్గట్ల: ఏర్గట్ల గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వి.బి.–రామ్ (జి) పథకం కింద రూ.25 లక్షల 25 వేల నిధులు విడుదల చేసినట్లు మండల బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి మంజూరైన ఈ నిధులు గ్రామంలో అభివృద్ధి పనులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామానికి నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, నిధుల మంజూరుకు కృషి చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, సర్పంచ్ ఉపేందర్ రెడ్డి కిబీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులను గ్రామ అభివృద్ధికి సద్వినియోగం చేయాలని వారు ఆకాంక్షించారు.

సొంతింటి కల నెరవేరిన వేళ.. ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

చేసిన ఎమ్మెల్యే దా.ఆర్.భూపతి రెడ్డి



నిజామాబాదు రూరల్, సిరికొండ, ప్రజా జ్యోతి ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి సొంతింటి కలను సాకారం చేస్తూ.. వారి ముఖాల్లో చిరునవ్వులు కాంగ్రెస్ ప్రభుత్వం నింపుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే దా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మోపాల్ మండల పర్యటనలో భాగంగా సింగంపల్లి గ్రామానికి చెందిన గోరుకంటి మానస–డిశెండర్ లకు చెందిన ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి ఆనందాన్ని ఎమ్మెల్యే తో పంచుకున్నారు. సంతోషంతో మిఠాయిలు తినిపించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారితో ఆప్యాయంగా మాట్లాడి.. వారి సంతోషంలో భాగస్వాములయ్యారు.

ముప్కాల్‌లో రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 6



మండలంలోని ముప్కాల్ గ్రామంలో శుక్రవారం ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో సన్న, చిన్నకారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేంద్రీయ వ్యవసాయ విధానాలు, ఆరుతడి పంటల సాగు, ఆయిల్‌పామ్ పంట సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అభ్యుదయ రైతులు సాయన్న, కట్ట గోపి తదితరులతో పాటు ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్, స్నేహశ్రీ పాల్గొన్నారు.

ఏళ్లెన్నో గడిచినా.. చెదరని స్నేహబంధం!

ఐదు దశాబ్దాల తర్వాత కలిసిన బాల్యమిత్రులు..

ఆత్మీయ పలకరింపులు.. మధుర జ్ఞాపకాలతో ఏర్గట్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాజ్యోతి, ఏర్గట్ల:కాలం మారినా.. వయస్సు పెరిగినా.. చిన్ననాటి స్నేహబంధం మాత్రం చెదరలేదు. ఐదు దశాబ్దాల తర్వాత ఏర్గట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకుని ఆనందోత్సాహాల మధ్య మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 1974--1977 కాలంలో పదో తరగతి చదువుకున్న నాటి విద్యార్థులు, ప్రస్తుతం 60 ఏళ్లు దాటిన వయస్సులో శుక్రవారం (నవంబర్ 6) ఆత్మీయంగా కలుసుకున్నారు. పాఠశాల విద్యాభ్యాసానికి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ -- డైమండ్ జూబ్లీ గ్రాండ్ రీయూనియన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల్లోని అనుభవాలు, తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.డి. మునీర్ హాజరై పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సమ్మేళనంలో శ్రీరాముల రత్నయ్య, ఏనుగందుల గణేష్, దొంతుల హన్మండ్లు, సజ్జనపు సుదర్శన్, గుడ్ల ప్రకాష్, తొగటి సూర్యనారాయణ, కొండబత్తిని గంగకిషన్, కామిని గణేష్, ఏనుగందుల రాజేశ్వర్, కడకుంట్ల నగేష్, పిట్ల రాజా విఠల్, తాటికొండ రాజేశ్వర్, రాంపెల్లి రఘుపతి, బొంపెల్లి కైలాష్, గుండా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల పోరాటానికి ఫలితం.. స్టేషన్ తండాకు అదనపు గదుల ప్రతిపాదన

నరేంద్ర మోదీ నాయకత్వంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమైంది: సర్పంచ్ భారతి జగత్ సింగ్



ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 6 ఇందల్వాయి: మండలంలోని స్టేషన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో అదనపు గదులు, కాంపౌండ్ వాల్, హాల్, కిచెన్ షెడ్, వాష్‌రూమ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు రావడం పదేళ్ల గ్రామస్తుల పోరాటానికి ఫలితమని గ్రామ సర్పంచ్ భారతి జగత్ సింగ్ అన్నారు.2016 నుంచి 2026 వరకు అదనపు గదుల నిర్మాణం కోసం ఎంపీడీవో, విద్యాశాఖ అధికారులు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా తమ సమస్యను ఎవరూ పట్టించుకోలేదని ఆమె తెలిపారు. ఎన్నో ఏళ్లుగా చేసిన ప్రయత్నాలు ఫలించని పరిస్థితిలో, ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలో వి బి జి రామ్ జీ పథకం ద్వారా తమ గ్రామానికి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్, మండల అధ్యక్షుడు శ్రీనన్న, మాజీ మండల అధ్యక్షుడు నాయుడు రాజన్నలకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.గ్రామంలో అదనపు గదులతో పాటు సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు కూడా కృషి చేస్తామని భారతి జగత్ సింగ్ తెలిపారు. ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించి తమ అడుగులు వేయాలని ఆమె కోరారు.



పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ



పశువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ సుజాత శ్రీనివాస్

ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) నవంబర్. 6 ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గేదెలు, ఆవులు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర ద్వారా డాక్టర్ సీహెచ్ రాజు పశువులకు ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని పశువులు కలిగిన వారందరూ తమ ఆవులు, గేదెలు, దూడలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఉచితంగా అందిస్తున్న ఈ మందుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ అధ్యక్షుడు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో విజయవంతంగా ముగిసిన ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమం: సర్పంచ్ పుప్పాల నరేష్

మోర్తాడ్,06నవంబర్(ప్రజాజ్యోతి):మండలంలోని



తిమ్మాపూర్‌గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రగతి పథంలో తిమ్మాపూర్ గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో శుక్రవారం తిమ్మాపూర్‌లో ప్రత్యేక ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ అధ్యక్షత వహించగా, పంచాయతీ కార్యదర్శి బాస నరేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల నరేష్ మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం, ప్రజల సంక్షేమం, మహాత్మా గాంధీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యం' సాధనే ధ్యేయంగా తమ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. స్పెషల్ డ్రైవ్ వసూళ్ల కార్యక్రమంలో 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవడానికి శ్రమిస్తున్న జీపీ (గ్రామపంచాయతీ) సిబ్బంది అందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అలాగే, గ్రామ అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులు చెల్లిస్తున్న గ్రామస్తుల మంచి మనసును, సహకారాన్ని సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమ సమయంలో గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి ప్రాథమిక అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

భూ భారతి రీ సర్వేలో గ్రామ శివారు సరిహద్దుల గుర్తింపు



నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న భూ భారతి భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా వర్ని మండలంలోని కూనిపూర్, జలాల్‌పూర్ గ్రామాల శివారు సరిహద్దులను అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను మండల తహసీల్దార్ ప్రశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న తీరును, ఇప్పటివరకు గుర్తించిన సరిహద్దుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూనీపూర్ గ్రామ సర్పంచ్ బోయిడి లక్ష్మణ్, మండల గిర్దావర్ శ్యామ్, గ్రామ పాలనాధికారి భీమేష్, సర్వేయర్ చంద్రయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో భక్తి సందడి.. భారడి పోచమ్మకు ఘనంగా బోనాలు



భక్తులకు అన్నప్రసాద వితరణ.. ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్తులు

బీర్కూర్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో గ్రామదేవత భారడి పోచమ్మ బోనాల ఉత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో భక్తిభావాన్ని నింపిన ఈ వేడుక గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామదేవత భారడి పోచమ్మ ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థించారు. బోనాల ఉత్సవంలో గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తితో అమ్మవారికి బోనాలు సమర్పించడంతో పాటు అన్నదానం నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతను, భక్తిభావాన్ని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానెవ్వ గంగొండ, శ్రీను పటేల్, అంజయ్య, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, శివ, రవి, కాశీరాం, శంకర్, పీరయ్య, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు కు మార్కట్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. సొంత ఇల్లు లేని వాళ్లకు సొంత ఇల్లు కల నెరవేరేనందుకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లో భాగంగా సొంతిల్లు లేక సంవత్సరాల తరబడి అద్దేళ్లలో ఉంటూ జీవం గడుపుతున్న వారికోసం ప్రవేశపెట్టిన పథకం ఇందిరమ్మ నివాస గృహం పథకం. ఈ సందర్భంగా మార్కంటి గిరిజ రాజశేఖర్ వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినందున గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నవీన్, వార్డ్ మెంబర్ హరీష్ ఆధ్వర్యంలో ఇల్లు కు మార్కెట్ వేయడం జరిగింది. పేదలకు సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ రావుఫ్,బిపెట నర్సింలు, మండల యూత్ అధ్యక్షులు గాండ్ల రంజిత్ , మండల మహిళా అధ్యక్షురాలు దండబోయిన అంజవ్వ, ఉపాధ్యక్షురాలు స్వరూప , టౌన్ కార్యదర్శి గాండ్ల నర్సింలు, వార్డు సభ్యులు పిప్పరిలింబాద్రి ,కాలభైరస్వామీ డైరెక్టర్ తూర్పు రాజు , గంగ రాజాం గౌడ్ , ఎర్రోళ్ల పెద్ద స్వామి ,అద్నాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు హోలీ, మరియు సినియర్ కార్యకర్త నామాల శంకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు,మార్కంటి రవి,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) నవంబర్ 8న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల సాకారమైన పేద కుటుంబాల ఇళ్లలో ఈ నెల 8వ తేదీన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో దీపాలు వెలిగించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య దీపావళి వేడుకలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన 16,163 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పూర్తయిన ప్రతి ఇంటిలో ఈ వేడుకలు నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



వేడుకల నిర్వహణకు ప్రత్యేక సూచనలు

పూర్తయిన ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' గుర్తుతో పాటు లబ్ధిదారుని పేరు, ఇంటి సంఖ్య, మంజూరు చేసిన సంవత్సరం, ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయం వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలి. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు ప్రమిదలతో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలి. ఇందిరమ్మ ఇళ్ల పథకం అనువర్తనం ద్వారా వేడుకలకు సంబంధించిన చిత్రాలు, కుటుంబ సభ్యులతో దిగిన చిత్రాలను నమోదు చేయాలి. ప్రతి గ్రామ పంచాయతీ, పురపాలక వార్డు పరిధిలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిర్మాణానికి ముందు, నిర్మాణం పూర్తయిన తర్వాత చిత్రాలతో ప్రదర్శన ఫలకాలను ఏర్పాటు చేయాలి. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయాలి.

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం

ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే సమయంలో ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఇంటిలో దీపావళి అనే గుర్తింపు పదాలను ఉపయోగించాలని సూచించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సొంతింటి కల నెరవేరిన ఆనందాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కోరారు.

అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6(ప్రజాజ్యోతి) : నగరంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 17,19వ డివిజన్ల లో శుక్రవారం రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు 20 లక్షల కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. ఆ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఇందూరు అభివృద్ధి పై చర్చించానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఎమ్మెల్యే ఫండ్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో ఉన్న బడ్జెట్ తో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఇందూరులో బీజేపీ గెలిచిందని నిధులు కేటాయించడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, చింతా ప్రసూన,పసునూరి రాము, మమత శివ, మాయావార్ సాయిలు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6(ప్రజాజ్యోతి) : నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ గంగాదాస్ తెలిపారు. ధన్వంతరి విగ్రహానికి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్ పూలమాలవేశారు ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైద్యులు విగ్రహ దాత డాక్టర్ స్వామి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీవాణి , జ్యోత్స్న, అరవింద్, విజయభాస్కర్, రామకృష్ణనాయనా, ఉమా, ఆర్ బి ఎస్ కే ఎన్ ఆర్ హెచ్ ఎం డిపిఎం వందన, ఆయుష్ ఫార్మసిస్ట్ న్యావనంది పురుషోత్తం, సామాజిక కార్యకర్తలు కొట్టు రమేష్, రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, ఆయుష్ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాదాస్ మాట్లాడుతూ క్షీరసాగర మధనం దేవతలు రాక్షసులు కలిసి క్షీరసాగరాన్ని మదించినప్పుడు చివరిగా చేతిలో అమృత కలశంతో ధన్వంతరి శ్రీమహావిష్ణువు అవతారంలో ఆవిర్భవించారు. ఆర్ఎంపీ వైద్యులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6(ప్రజాజ్యోతి) : హైదరాబాద్ మహానగరంలో బిసి ఆత్మగౌరవ భవనాల నిర్మాణ కొరకు ప్రతి ఒక్క బీసీ కులానికి ఐదు కోట్ల చొప్పున దాదాపు 88?కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ధన్యవాదములు తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో బీసీల కొరకు ఒక ఆత్మ గౌరవ భవనం ఏర్పాటు అనేది నిజంగానే బీసీలందరూ గర్వంగా తలెత్తుకునే విధమైన కార్యక్రమమని బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని కేర్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీసీల అభ్యున్నతి కొరకు ఇలానే పాటుపడాలని బీసీలకు ప్రభుత్వాలు వెన్నుదన్నుగా ఉంటే ముందుకు సాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యాడ శంకర్,సాయి బసవ,పోతుగంటి గంగాధర్, దేశాయి గంగాధర్,సత్యనారాయణ,హనుమాండ్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా భూపతి రెడ్డిని కలిసిన గ్రామ శాఖ నూతన కార్యవర్గం



నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట గ్రామ పంచాయతీ దూస్గాం గ్రామ కాంగ్రెస్ శాఖ నూతన కార్యవర్గం సభ్యులు శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో స్థానిక సర్పంచ్ లకావత్ దేవిసింగ్ నేతృత్వంలో శాఖ అధ్యక్షులు బిల్యా, కార్యవర్గ సభ్యులు తారాచంద్, రవి, రాంచందర్, గంగారాం, శ్రీలాల్, నారాయణ, రతన్ సింగ్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు. అనంతరం పలు అంశాల పై చర్చించారు.

బోధన్ : సాలూర మండల రైతు వేదికలో ATMA RPL కార్యక్రమం నిర్వహణ -- ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన

సాలూర మండలంలోని సాలూర రైతు వేదికలో ూూహీూ ఆధ్వర్యంలో ఞూూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం, శాస్త్రవేత్తల అనుభవాలను పంచుకోవడం, రైతులకు ఉపయోగపడే సాంకేతికతను క్షేత్రస్థాయిలో అమలు చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వాతావరణంలో సంభవించే మార్పులు, వర్షపాతం అస్థిరత, వ్యవసాయంపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, నీటి వినియోగంలో పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగు, సమగ్ర వ్యవసాయ విధానాలపై రైతులకు సూచనలు అందించారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, వాతావరణ మార్పులను ఎదుర్కొంటూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ూూహీూ్ణ డైరెక్టర్ తిరుమల ప్రసాద్,సర్పంచ్ సోక్కం లావణ్య రవి, సాలూర సొసైటీ చైర్మన్ అల్లె రమేష్ ,ూణూ బోధన్ శ్రీనివాస్, ఎుశీ యిశ్రీశీశీతీుు, ుఖశీం,ుఎుఖ రుద్రూర్ శాస్త్రవేత్త ఇంధుధర్ రెడ్డి, జగిత్యాల జిల్లా నుండి ప్రిన్సిపల్ ప్రతినిధులు సౌజన్య , అర్చన హాజరయ్యారు.



భూ వివాదం నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులపై దాడి నలుగురిపై కేసు నమోదు.




సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదం నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులపై దాడి చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే, తేదీ 06.11.2026న కొండాపూర్ గ్రామంలో వివాదాస్పద భూమిలో ఇంటి నిర్మాణం కోసం పునాది పనులు చేపడుతున్న విషయమై ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో పాత కక్షలను మనసులో పెట్టుకొని పల్లపు వెంకన్న, సురేందర్, రవీందర్, లక్ష్మి అనే నలుగురు వ్యక్తులు కలిసి పునాదిరాయితో పల్లపు రాజన్న (బాధితుడు) పై పలుమార్లు దాడి చేయగా, ఆయనకు ముఖం, ఛాతి మరియు ఎడమ కాలికి గాయాలయ్యాయి. అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఫిర్యాదుదారుడిని కూడా నెట్టివేసి కాళ్లతో తన్నడంతో పాటు, అక్కడికి వచ్చిన అతని తల్లిని జుట్టు పట్టుకొని లాగి దాడి చేసి చంపుతామని బెదిరించారు. ఈ ఘటనపై బాధితుడి కుమారుడు పల్లపు లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.భూ వివాదాల విషయంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని సిరికొండ పోలీసులు హెచ్చరించారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని పోలీసులు సూచించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థి అద్వైత్ రెడ్డి ఎంపిక.



సిరికొండ, ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 7, 8 తేదీలలో హైదరాబాద్‌లోని సైనిక్‌పురిలో గల భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలుర సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి గాదరి అద్వైత్ రెడ్డి ఎంపికయ్యాడు.శుక్రవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గాదరి అద్వైత్ రెడ్డిని జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వాన్ని అలవర్చుతాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, రవి, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ తో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ భేటీ



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6(ప్రజాజ్యోతి) :నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో భేటీ అయ్యారు. ఆయా శాఖల వారిగా కొనసాగుతున్న పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆర్‌అండ్ బీ,?పబ్లిక్ హెల్త్,కార్పొరేషన్,మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర ఉన్నతాధికారులతో ఆయా పనుల పురోగతి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో శాశ్వత భవనాలు,రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి రోడ్డు పనులు, కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు స్థలసేకరణ తదితర అంశాలపై చర్చించారు. వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఉన్నారు.

దీపావళి ధమాకా కామారెడ్డి పోలీసుల పక్కా నిఘా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి)దీపావళి వచ్చిందంటే చాలు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఒకటే హడావుడి జిల్లా అంతటా ఇళ్లన్నీ దీపాల వెలుగులతో కళకళ లాడిపోతాయి. ప్రతి ఒక్కరూ షాపింగ్‌లు, పిండి వంటలు, ఊళ్లకు వెళ్లే ప్రయాణాల హడావుడిలో మునిగిపోతారు. సరిగ్గా మన పండుగ సంతోషం పీక్స్‌లో ఉన్నప్పుడే, మన ప్రమేయం లేకుండా సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చే సైలెంట్ కిలర్స్ కొందరు పొంచి ఉంటారు.వాళ్లే 'కంత్రీ దొంగలు'ఊళ్లకు వెళ్లే క్రమంలో మనం చేసే చిన్న చిన్న అజాగ్రత్తలను ఆసరాగా చేసుకుని వారే మన ఇంటి యజమానులుగా సీన్ లోకి ఎంట్రీ ఇస్తారు. అందుకే ఈ దీపావళికి మన ఇల్లు ఒక అజేయమైన బాహుబలి కోటలా మారాలి. దొంగలు మన ఇంటి వైపు చూడాలంటేనే వణికిపోయేలా పక్కా మాస్ ప్లానింగ్ ఉండాల్సిందే.ఇంటి భద్రత విషయానికి వస్తే మొదటగా గుర్తొచ్చేది డోర్ లాకింగ్ సిస్టమ్. "ఒక్కసారి లాక్ పడితే... ఆ తాళం కీ లేకుండా తెరిచే ప్రసక్తే లేదు, ఇలాంటి నాణ్యమైన సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌లు లేదా డిజిటల్ స్మార్ట్ లాక్స్ వేయాలి. ఇక ఇంటి చుట్టూ స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అయ్యే సీసీ కెమెరాలు అమరిస్తే, మీరు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా మీ ఇంటిని అచ్చట నుండే పర్యవేక్షణ చేయవచ్చు. "ఇంటి ముందు ఎత్తైన బాగములో సీసీ కెమెరా అగుపడేల ఉంటే దొంగలకైనా, కంత్రీలకైనా విజువల్స్ పక్కా రికార్డ్ అవుతున్నాయనేల హెచ్చరిక వెళ్లాల్సిందే. ఒకవేళ దొంగలు తెలివితో కరెంట్ సరఫరా ఆపాలనుకున్న కెమెరాలు ఆగకుండా ఇన్వర్టర్ కనెక్షన్ ఉండెలా చూసుకోవాలి. సీసీ కెమెరానే మా ధైర్యం అనే భయం లేని భరోసా రావాలి. అలాగే ఇంట్లో బంగారం, భారీగా నగదు ఉంచకుండా "కోటలోకి వచ్చినా లాకర్ దొరకదు అంతా సీక్రెట్ లాకర్ మాయాజాలం ఉంది అని అనిపించేలా ముందే బ్యాంక్ లాకర్లలో దాచేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా నా ప్లాన్స్ బయటకు చెప్పను సోషల్ మీడియాలో రీల్స్ పెట్టి విలన్లకు క్లూస్ ఇవ్వను అంటూ ఊరెళ్లే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లు, ఫేస్‌బుక్‌లలో పోస్ట్ చేయకుండా సీక్రెట్‌గా ఉంచడమే మన పక్కా స్కెచ్ ఇక ఇల్లు సేఫ్‌గా ఉన్నాక మొదలయ్యేది అసలైన 'పటాకుల ధమాకా' ఆకాశంలో రంగు రంగుల కాంతులు, బాంబుల శబ్దాలు మోగుతున్నప్పుడు సెక్యూరిటీని అస్సలు విస్మరించకూడదు. చేతిలో బాంబులు పట్టుకుని కాల్చే రిస్కీ స్టంట్లు చేయకుండా పక్కా సేఫ్టీతో ఉండి మాస్ పటాకుల ధమాకా పేల్చడమే నిజమైన గేమ్ ఛేంజర్ అని నిరూపించాలి. పటాకులు కాల్చే ప్రదేశంలో ఒక బకెట్ నీళ్లు, ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలి. మన పిల్లల నవ్వు కంటే పెద్ద పండుగ ఏముంది? నిజమే అయితే పెద్దల పర్యవేక్షణలో పొల్లలు పటాకులు పేల్చడమే అసలైన సెలబ్రేషన్. టైట్ కాటన్ దుస్తులు, షూస్ వేసుకోవడం మర్చిపోవద్దు. తలుపులు తెరిచి ఉంచూతాం ఎవరైనా ఇంట్లోకి దూరే అవకాశం ఉన్నది జాగ్రత్తగా ఉండవలెను.కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం సిద్ధంగా ఉంటుంది. ఎక్కువ రోజులు ఊరెళ్తుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి. జిల్లా పోలీస్ ట్రాకింగ్‌లో ఉంటే ఏ కంత్రీ దొంగ అయినా సీన్/నిఘా నేత్రం నుంచి ఎస్కేప్ అవ్వలేడు.



అన్నంత పక్కాగా మన రక్షణ వ్యవస్థ పనిచేస్తోంది. ఏ చిన్న అనుమానం వచ్చినా లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 112 నంబర్ కు డయల్ చేయండి. ఈ జాగ్రత్తలన్నీ పాటిస్తూ, అజాగ్రత్త అనే విలన్‌ను పక్కన పెట్టి ఈ దీపావళిని మీ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సురక్షితంగా జరుపుకోండి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ సురక్షితమైన, సంతోషకరమైన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగవేళ బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రమాదాలకు తావులేకుండా సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.మీ దీపావళి వెలుగుల మయం కావాలి మీ భద్రతే మా బాధ్యత

పోక్సో కేసులో నిందితుడికి 15 ఏళ్ల శిక్ష

5000 రూపాయల జరిమానా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) తాడ్వాయి పోలీసుల పకడ్బందీ విచారణ పక్కా సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరం. చిన్నారులపై దారుణాలకు తావులేదు చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు. బాధితురాలికి భరోసా – నేరస్తుడికి శిక్ష అంకితభావంతో పనిచేసిన అధికారులను అభినందించిన కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఫిర్యాదుదారుడి కథనం ప్రకారం 2022 జూన్ 12న కూలిపనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తండ్రికి, తన 9 ఏళ్ల కుమార్తె కడుపునొప్పితో బాధపడుతూ ఏడుస్తుండటం కనిపించింది. ఎందుకు నొప్పి వస్తుందని అడగగా, బాలిక భయపడుతూ జరిగిన విషయాన్ని బయటపెట్టింది. నిందితుడు మంగళి చిన్న గంగాధర్ (అంజయ్య) చాక్లెట్ ఆశ చూపి, మాయమాటలు చెప్పి బాలికను తన ఇంటికి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చిన్నారిపై జరిగిన ఈ నేరాన్ని పోలీసులు అత్యంత ప్రాధాన్య కేసుగా తీసుకున్నారు. బాధితురాలితో పాటు ఆమె కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని విచారించి, నిందితుడైన మంగళి చిన్న గంగాధర్ (తండ్రి అంజయ్య, వయస్సు (49)ను అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన అన్ని రకాల సాక్ష్యాధారాలను సేకరించి, పోక్సో చట్టం కింద న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లాలోని ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టు రేప్ అండ్ పోక్సో కేసుల విచారణ కోర్టు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా నిందితుడి పై నేరా రోపణలు రుజువైనట్లు నిర్ధారించి, అతనికి 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ

చిన్నారులపై దారుణాలకు, అఘాయిత్యాలకు పాల్పడే నేరస్తులకు చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని ఈ తీర్పు మరోసారి నిరూపించింది. చిన్నారుల భద్రత, రక్షణే మన ప్రథమ ప్రాధాన్యత. నేరాలకు పాల్పడితే చట్టం ముందు ఎంతటి వారైనా తప్పించుకోలేరు. ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టి, నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన అప్పటి తాడ్వాయి ఎస్‌హెచ్‌ఓ అంజనేయులు, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ నరేష్ , డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసుల తరఫున న్యాయస్థానంలో వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ మనోజ్ఞ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ పండరి, కోర్టు



కానిస్టేబుల్ దేవిచంద్ ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందించారు.

నేర నియంత్రణ, కేసుల పరిష్కారంలో సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06(ప్రజా జ్యోతి)ప్రతి అధికారి పోలీస్ శాఖ ప్రతిష్ఠ పెంపొందించేలా విధులు నిర్వహించాలి.సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ ద్వారా కేసుల దర్యాప్తు పురోగతిపై స్వయంగా పరిశీలన.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు బాధితులకు సత్వర న్యాయం అందించాలి.దీర్ఘకాలిక పెండింగ్, మిస్సింగ్ కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి.జైలు నుంచి విడుదలైన వ్యక్తుల పర్యవేక్షణ వ్యవస్థే పకడ్బందీగా అమలుపై అధికారులకు దిశానిర్దేశం.జూదం, పేకాట నిర్మూలనకు 4 ప్రత్యేక బృందాలతో 24/7 నిఘా -- జూదం ఆడినా, నిర్వహించినా కఠిన చర్యలు తప్పవు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణ. ప్రజానుకూల పోలీసింగ్‌కు ప్రాధాన్యత. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే అంశాలపై సమగ్రంగా సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.సమావేశంలో భాగంగా ఎస్పీ సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ అప్లికేషన్‌ను స్వయంగా పరిశీలించి, వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతిని ఆన్‌లైన్ ద్వారా పరిశీలించారు. కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలు, దర్యాప్తు పత్రాలు, వీడియోలు, ఫొటోలను అప్లికేషన్‌లో ఏ విధంగా నమోదు చేసి పొందుపరుస్తున్నారో క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు, కీలక ఆధారాలను క్రమపద్ధతిలో నిర్ణీత సమయంలో సీసీటీఎన్ఎస్ లో నమోదు చేయాలని, దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రాథమిక బాధ్యతని ఎస్పీ స్పష్టం చేశారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాల సేకరణకు ప్రాధాన్యతనిస్తూ న్యాయస్థానాల్లో నేరస్థులకు శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. దర్యాప్తులో ఎదురయ్యే సాంకేతిక, చట్టపరమైన





సందేహాల నివృత్తికి ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు. జైలు నుంచి విడుదలైన వ్యక్తుల పర్యవేక్షణ వ్యవస్థ గురించి అన్ని ఎస్‌హెచ్‌ఓలు, అధికారులకు వివరించారు. ఈ వ్యవస్థ ద్వారా విడుదలైన వ్యక్తుల వివరాలను నమోదు చేసి, నిబంధనలకు అనుగుణంగా వారి కదలికలు, ప్రవర్తన, కార్యకలాపాల పై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. తిరిగి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు నిఘా ఉంచి నేరాల పునరావృతిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, రహదారి భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ట్రాఫిక్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. షీ టీమ్స్ నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని, మహిళలపై వేధింపులను అరికట్టడంతో పాటు విద్యాసంస్థల్లో భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, ప్రధాన కూడళ్లు, గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నిఘాను బలోపేతం చేయాలని తెలిపారు. రాత్రి గస్తీ, బీట్ పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, ఏటీఎం ల వద్ద అలారం సిస్టమ్‌లు, సీసీ టీవీలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.ప్రతి పోలీస్ అధికారి తన విధి నిర్వహణ ద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో గౌరవం, నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలు, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, విధుల్లో క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ నెలవారీ నేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, బాన్సువాడ డీఎస్పీ పి. విట్టల్ రెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పి గట్టుమల్లు. ఏఆర్ డిఎస్పి ఉదయ్ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, డీపీఓ రైటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావంతో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన



ఏఈఓ బబిత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) కన్నాపూర్ గ్రామంలో ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిన సందర్భంగా భూమి లో నీటి స్థాయి తగ్గిపోవడంతో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి బబిత క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి, రైతుల నుంచి వివరాలు సేకరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా దీర్ఘ కాలిక పంటలు కాకుండా ఆరుతడి పంటలు వేసుకొని రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కు అవకాశం ఉంటుందని, తద్వారా పెట్టుబడి తగ్గడమే కాకుండా పంట మార్పిడి ద్వారా తక్కువ సమయంలో చేతికి వచ్చే పంటలు వేసుకొని రైతులు లబ్ధి పొందాలని పలు సూచనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

భవానిపేట్ వాసికి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్



ఎల్లారెడ్డి, నవంబర్ -6(ప్రజా జ్యోతి) లింగంపేట్ మండలం భవానిపేట్ గ్రామ చెందిన పెద్దకాపు దశరథం భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. పర్యావరణ పునరుద్ధరణ కోసం నూతన జీఎన్ఓ – ఆధారిత నానోమెటీరియల్స్ యొక్క లక్షణీకరణ మరియు ఫోటోకాటలిటిక్ మూతీల్యాంకనం (క్యారెక్టరిజషన్ అండ్ ఫోటోకాటాలైటిక్ ఇవాల్యుయేషన్ అఫ్ నవల్ జీఎన్ఓ–బేసడ్ నానోమెటీరియల్స్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ర్ట?మీడియేషన్) అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా జింక్ ఆక్సైడ్ ఆధారిత నూతన నానో పదార్థాల లక్షణాలను విశ్లేషించడం, వాటి ఫోటోకాటలిటిక్ సామర్థ్యాన్ని అధ్యయనం చేయడం ఈ పరిశోధన ప్రధాన ఉద్దేశ్యం. పర్యావరణ కాలుష్య నివారణలో ఈ నానో పదార్థాల ఉపయోగాన్ని పరిశోధన ద్వారా విశ్లేషించారు. జగదీష్ ప్రసాద్ ఝాబర్మల్ టిబ్రేవాలా విశ్వవిద్యాలయం (ఎస్ .జీ .జీ.టీ . యూనివర్సిటీ), రాజస్థాన్ లో డా. నితికా చౌదరి మార్గదర్శకత్వంలో ఈ పరిశోధనను పూర్తి చేశారు.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని గ్రామస్తులు, ప్రముఖులు ఆయనను అభినందించారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన మాచారెడ్డి పోలీసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06(ప్రజా జ్యోతి) కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై చెరువులోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని మాచారెడ్డి పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా కాపాడారు.అక్కాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి వద్ద భార్యతో గొడవపడి మనస్తాపంతో మాచారెడ్డికి చేరుకుని, అక్కడి చెరువులోకి వెళ్తుండగా స్థానికుడైన మహేందర్ రెడ్డి గమనించి వెంటనే 112 డయల్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై ఆదేశాల మేరకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ గంగాధర్, హోంగార్డు రమేష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. 112 డయల్‌కు సమాచారం అందించిన మహేందర్ రెడ్డి సహకారంతో సదరు వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చి ప్రాణాపాయం నుంచి కాపాడారు.అనంతరం అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, కుమారుడిని సంఘటనా స్థలానికి పిలిపించి తండ్రికి ధైర్యం చెబుతూ కౌన్సెలింగ్ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు అవసరమైన సూచనలు చేసి, వారి వెంట సదరు వ్యక్తిని క్షేమంగా ఇంటికి పంపించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..!

కుటుంబ సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులతో మనస్తాపానికి గురైనప్పుడు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ధైర్యంగా సమస్యలను ఎదుర్కొంటూ కుటుంబ సభ్యులు, పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్నవారిని గమనించిన వెంటనే 112 డయల్‌కు సమాచారం అందించాలని కోరారు. ఆపద సమయంలో స్పందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీస్ సిబ్బంది గంగాధర్, రమేష్‌తో పాటు సమాచారం అందించి సహకరించిన మహేందర్ రెడ్డిని అభినందించారు.

దళితబంధు విచారణపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు?

ఎన్నికల హామీ ఏమైంది.. మూడేళ్లుగా
విచారణ ఎందుకు జరపడం లేదు?
ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుపై టీఆర్ఎస్ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు సంజీవులు తీవ్ర విమర్శలు

బీర్కూర్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):నిజాంసాగర్ మండలంలో దళితబంధు పథకం అమలులో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని టీఆర్ఎస్ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం. సంజీవులు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, దళితబంధు వ్యవహారాన్ని పక్కనపెట్టడం వెనుక కారణాలేమిటని నిలదీశారు. శుక్రవారం సాయంత్రం బీర్కూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఎమ్మెల్యేపై పలు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సంజీవులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 1,536 మంది లబ్ధిదారులకు యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. అయితే ఈ పథకం అమలులో అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు, కొందరు దళారులు కలిసి భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారని సంజీవులు గుర్తుచేశారు. లబ్ధిదారులు స్వయంగా ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ, మూడేళ్లు గడుస్తున్నా విచారణ ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. గత ఎమ్మెల్యే హన్మంత్ షిండేతో ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని సంజీవులు ఆరోపించారు. ఎన్నికల ముందు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకున్న నాయకులు, ఇప్పుడు దళితబంధు అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఇద్దరు నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు పథకంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై స్థానిక కలెక్టర్‌తో సమగ్ర విచారణ జరిపించాలని, లబ్ధిదారులకు కేటాయించిన నిధులు, యూనిట్ల పంపిణీ, బ్యాంకు ఖాతాల లావాదేవీలను పరిశీలించాలని కోరారు. విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి విచారణకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తన పదవికి రాజీనామా చేసి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే హైదరాబాద్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్ జనరల్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు సంజీవులు వెల్లడించారు. త్వరలో ఏసీబీ విచారణ



చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దళితులకు జరిగిన అన్యాయంపై తన పోరాటం కొనసాగిస్తానని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పర్యటించి దళితులను ఐక్యం చేసి వారిలో చైతన్యం తీసుకొస్తానని తెలిపారు. దళితబంధు పథకం నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఈ సందర్భంగా సంజీవులు డిమాండ్ చేశారు.


బోర్లంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఐదుగురు అరెస్ట్



నగదు, మూడు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లు, సైకిల్ స్వాధీనం

బాన్సువాడ, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):బాన్సువాడ పోలీసుల మెరుపు దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. బోర్లం గ్రామంలోని పాత అంగన్వాడీ భవనంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోర్లం గ్రామంలోని పాత అంగన్వాడీ భవనం వరండాలో సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో కొందరు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో బాన్సువాడ పోలీసులు అక్కడికి చేరుకుని ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న వడ్ల లక్ష్మణ్, గడ్డం శేఖర్ గౌడ్, టేకుల గంగారాం, దేగాం అశోక్, మన్నె సాయిలును అదుపులోకి తీసుకున్నారు.
వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ. 1,200 నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లు, ఒక సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గ్రామాలు, పట్టణాల్లో పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

కోటిలింగేశ్వర ఆలయ నిర్మాణాన్ని దర్శించుకున్న తొగుట పీఠాధిపతి



కామారెడ్డి రూరల్ నవంబర్ 6 ప్రజా జ్యోతి మచ్చేందర్ సేవాభావాన్ని అభినందించిన మాధవానంద సరస్వతి స్వామీజీ కామారెడ్డి పట్టణంలోని 9వ వార్డు కల్కి నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న కోటిలింగేశ్వర ఆలయాన్ని, అభయాంజనేయ స్వామివారిని శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాధవానంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ.. మచ్చేందర్ తన సొంత ఖర్చులతో స్థలాన్ని కొనుగోలు చేసి, భక్తుల ఆధ్యాత్మిక సేవ కోసం కోటిలింగేశ్వర ఆలయాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇలాంటి పవిత్రమైన ఆలయ నిర్మాణానికి పూనుకున్న మచ్చేందర్‌పై సాక్షాత్తు కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తయ్యేలా కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ధైర్యం, శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో మచ్చేందర్ కుటుంబ సభ్యులతో పాటు వివిధ ఆలయాలకు చెందిన బ్రాహ్మణ అర్చకులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి దుకాణాల సముదాయము టెండర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) దేవాదాయ ధర్మాదాయశాఖ కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం, ఇసన్నపల్లి (రామారెడ్డి) గ్రామము శ్రీ కాలభైరవస్వామి దేవస్థానము. నందు సదరు దేవస్థానములో కిరాణం, టెంకాయ, గుమ్మడికాయ, పూజా సామాగ్రి, ఊస వేర్లు, బుక్ స్టాల్, కూల్ డ్రింక్స్ సమస్త గ్రామ ప్రజలకు భక్తులకు వ్యాపార -- సామాగ్రి, పూసవేర్లు దుకాణము సంబందించి తేది: 07-11-2026 శనివారం రోజున ఉదయం10 గం, లకు దేవస్థానము యందు బహిరంగ వేలము నిర్వహించ బడును కావున ఆసక్తి గలవారు రూ. 50.000/- డిపాజిట్ చేల్లించి వేలము యందు పాల్గోన గలరు. వేలములో పాల్గోను వారు "కుల ధృవీకరణ పత్రం" తప్పని సరిగా తీసుకరాగలరు. వేలము షరతులు వేలము సమయం నందు తేటపబడును.నోట్.....!ఈ యొక్క వేలం పాట తుది నిర్ణయం దేవాదాయ శాఖ వారికి షరతులు వర్తిస్తాయి ఇట్లు కార్యనిర్వాహణాధికారి కాలభైరవస్వామి దేవస్థానం గ్రా॥ ఇన్నపల్లి (రామారెడ్డి) రామారెడ్డి, జిల్లా కామారెడ్డి



ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన



ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, నవంబర్ -6(ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్ల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. రాత్రి వేళ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించడం లేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని శానిటేషన్, పారిశుద్ధ్యం, రోగులకు అందుతున్న వైద్య సేవలు, వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. రోగులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అర్ధరాత్రి స్వయంగా ఆసుపత్రిని సందర్శించి తనిఖీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సతీష్, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా నాయకులు పాల్గొన్నారు.

హాకీ ఎంపికల్లో కామారెడ్డి జిల్లా విద్యార్థుల ప్రతిభ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి పోటీలకు 37 మంది క్రీడాకారుల ఎంపిక

కామారెడ్డి రూరల్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 బాలబాలికల హాకీ ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. కామారెడ్డి మండలంలోని గర్ల్స్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 100 మంది క్రీడాకారులు ఉత్సాహంగా హాజరై తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ ఎంపిక పోటీల్లో 18 మంది బాలికలు, 19 మంది బాలురు కలిపి మొత్తం 37 మంది క్రీడాకారులు ఎంపిక కావడం విశేషం.

బాలికల విభాగంలో ఎంపికైన వారు:

వర్షిత, ఈశ్వరి, దీపిక, హిమబిందు, మేఘన, శరణ్య, వైష్ణవి, లోహిత, సోనాక్షి, సాక్షిత, సీహెచ్. రిషిత, కే. దీప్తి, సౌమ్య, సాత్విక, భవ్యశ్రీ, కావ్య, సహస్ర, నందిని.

బాలుర విభాగంలో ఎంపికైన వారు: తేజ, రోషన్ గౌడ్, రోహిత్, నవీన్, లోకేష్, రామ్ చరణ్, కృష్ణ, సుశాంత్, మనోజ్, హర్షవర్ధన్, వరుణ్, సందేశ్, ప్రభాస్, నెల్సన్, స్నేహిత్, శ్రీశాంత్, నవదీప్, ఋతుకేశ్వర్, సాత్విక్, అన్వేష్, ఎం.డి. యజ్దాన్. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వీరబ్రహ్మం, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఈ. శ్రీధర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి వెంకటేష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, స్రవంతి, మానస తదితరులు ఎంపిక పోటీల నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఎంపిక ప్రక్రియను నిర్వహించారు.

క్రీడాకారులకు అభినందనలు

జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి తదుపరి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి ఎంపిక పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.



ఎన్నినో ప్రభావంతో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన



ఏఈఓ నికిత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) గోకుల్ తండా గ్రామంలో ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిన సందర్భంగా భూమి నీటి స్థాయి తగ్గిపోవడంతో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి నికిత క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి, రైతుల నుంచి వివరాలు సేకరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా దీర్ఘ కాలిక పంటలు కాకుండా ఆరుతడి పంటలు వేసుకొని రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కు అవకాశం ఉంటుందని, తద్వారా పెట్టుబడి తగ్గడమే కాకుండా పంట మార్పిడి ద్వారా తక్కువ సమయంలో చేతికి వచ్చే పంటలు వేసుకొని రైతులు లబ్ధి పొందాలని పలు సూచనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డికి ప్రత్యేక బస్సులు నడపాలి



అసిస్టెంట్ డిపో మేనేజర్
సర్పంచ్ బండి ప్రవీణ్ ఉప సర్పంచ్ నవీన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) కామారెడ్డి బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ ను కలిసిన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ హన్మాయ్యోల్ల నవీన్ కామారెడ్డి బస్ డిపో నుండి నిత్యం నడుస్తున్న వివిధ గ్రామాలకు అనగా భీంగల్, అన్నారం, మద్దికుంట గ్రామాలకు వెళ్లే బస్సులు రామారెడ్డి మండల హెడ్ క్వార్టర్లో ప్యాసింజర్ రద్దీగా ఉండడంతో రామారెడ్డి లో ఆపకపోగా పాఠశాల, కళాశాల వెళ్లే విద్యార్థులకు, మరియు జీవనోపాధికి కామారెడ్డి వెళ్లే వారికి చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నందున ఇట్టి సమస్యను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురాగా సర్పంచ్ ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందజేసి ప్రజకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా రామారెడ్డికి ఉదయం ఒక ట్రిప్పు సాయంత్రం ఒక ట్రిప్పు ప్రత్యేక బస్సును వేయాలని ప్రతి బస్సు రామారెడ్డి బస్ స్టాప్ లో ఆపి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని డిపో అసిస్టెంట్ మేనేజర్ ని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం గొడుగుమర్రి గ్రామపంచాయతీ దామాల తండాలో 25 కెవి కొత్త ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ నియంత్రికను బిగించడం జరిగింది. ఎన్నో రోజుల తర్వాత కొత్త డిటిఆర్ మంజూరు కావడంతో తండవాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ సుధాకర్ , గొడుగు మర్రి తండా సర్పంచ్ రవి నాయక్, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, తండ పెద్దమనుషులు దాంలా నాయక్ పీర్సన్ నాయక్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



దిష్టి తీసేందుకు వెళ్లి మృత్యుఒడిలోకి తండ్రి, కూతురు!

కోటలపల్లి చెరువులో ప్రమాదవశాత్తు పడి ఇద్దరి మృతి

అనారోగ్యంతో ఉన్న భర్తకు దిష్టి తీసేందుకు వెళ్లగా విషాద ఘటన..

గ్రామంలో విషాదఛాయలు

కామారెడ్డి రూరల్ నవంబర్ 6(ప్రజాజ్యోతి)అనారోగ్యంతో ఉన్న భర్తకు దిష్టి తీయాలనే ఆలోచన ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. భర్త ఆరోగ్యం బాగుపడాలని కోరుకున్న భార్య, ఆమెకు తోడుగా వచ్చిన తండ్రి ఇద్దరూ అనూహ్యంగా మృత్యువాత పడిన హృదయ విదారక ఘటన కామారెడ్డి మండలంలో చోటుచేసుకుంది. దిష్టి తీసేందుకు వెళ్లిన తండ్రీకూతుళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఎవివరాల్లోకి వెళితే.. కామారెడ్డి మండలం లింగయ్యపల్లికి చెందిన సోమిశెట్టి రజిత భర్త మల్లేశం రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. భర్త ఆరోగ్యం మెరుగుపడాలని భావించిన రజిత కుటుంబ సభ్యులు దిష్టి తీయించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో రజిత తండ్రి, బేక్రియాల్‌కు చెందిన పెద్ద నరసయ్య సోమవారం కూతురు ఇంటికి వచ్చాడు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంటి వద్ద మల్లేశానికి దిష్టి తీసిన అనంతరం, ఆ దిష్టిని చెరువులో పడవేయడానికి రజిత తన తండ్రి పెద్ద నరసయ్యతో కలిసి సమీపంలోని కోటలపల్లి చెరువు వద్దకు వెళ్లింది. అక్కడ దిష్టిని చెరువులో పడవేసే క్రమంలో చెరువులో నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో పడిపోయారు. ఈ ప్రమాదంలో తండ్రీకూతుళ్లు ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కూతురు ఒకేసారి మృత్యువాత పడటంతో లింగయ్యపల్లి, బేక్రియాల్ గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. భర్త ఆరోగ్యం కోసం ఆరాటపడిన రజిత చివరకు తన ప్రాణాలనే కోల్పోవడం స్థానికులను కలచివేసింది. కూతురి కష్టంలో తోడుగా నిలవడానికి వచ్చిన తండ్రి కూడా తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న దేవునిపల్లి పోలీసులు ఎస్ ఐ రంజిత్ కేసు నమోదు చేసుకుని ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనతో రెండు గ్రామాల్లో విషాద వాతావరణం నెలకొంది.



చిన్నమల్లారెడ్డిలో సందడి చేసిన గంగిరెద్దులు

సంక్రాంతి సంప్రదాయాన్ని గుర్తుచేసిన గంగిరెద్దుల

విన్యాసాలు.. గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కళాకారులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం గంగిరెద్దుల రాకతో సందడి నెలకొంది. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గంగిరెద్దులు గ్రామంలోకి రావడంతో గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. గంగిరెద్దుల కళాకారులు వాటిని అందంగా అలంకరించి, ప్రత్యేకమైన వాయిద్యాల శబ్దాల నడుమ ఇంటింటికీ తీసుకెళ్తూ సందడి చేశారు. తెలుగు సంస్కృతిలో గంగిరెద్దులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సమయంలో గంగిరెద్దుల విన్యాసాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. గంగిరెద్దుల కళాకారులు తమదైన శైలిలో పాటలు పాడుతూ, డోలు, సన్నాయి వంటి వాయిద్యాల నడుమ ఎద్దులతో వివిధ విన్యాసాలు చేయించడం పల్లె ప్రజలకు ఆనందాన్ని పంచుతుంది. కళాకారులు అడిగిన ప్రశ్నలకు గంగిరెద్దులు తల ఊపుతూ సమాధానం ఇస్తున్నట్లుగా చేసే





విన్యాసాలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఒకప్పుడు సంక్రాంతి పండుగ వచ్చిందంటే ప్రతి పల్లెలో గంగిరెద్దుల సందడి కనిపించేది. ఇంటి ముందు గంగిరెద్దులను ఆడిస్తూ కళాకారులు ఆశీర్వచనాలు అందించడం, గ్రామస్తులు ధాన్యం, బియ్యం, వస్త్రాలు, కానుకలు అందించడం ఆనవాయితీగా ఉండేది. కాలక్రమేణా ఆధునిక జీవనశైలి ప్రభావంతో ఇలాంటి సంప్రదాయ కళలు క్రమంగా కనుమరుగవుతున్న తరుణంలో గంగిరెద్దుల రాక పాత జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసింది.
చిన్నమల్లారెడ్డి గ్రామంలో గంగిరెద్దుల రాకతో చిన్నారులు, యువత, పెద్దలు ఎంతో ఆసక్తిగా వాటి విన్యాసాలను వీక్షించారు. పల్లె సంస్కృతిని, మన పూర్వీకుల సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో గంగిరెద్దుల కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఎగ్రామీణ కళలను, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గంగిరెద్దుల కళాకారులను ఆదరించి ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించవచ్చని పలువురు పేర్కొన్నారు. గంగిరెద్దుల రాకతో చిన్నమల్లారెడ్డిలో పల్లె సంప్రదాయాల సందడి కనిపించింది.

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదు

ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలు నిర్వహించాలి

సూపర్వైజర్ పద్మజ

అంగన్వాడీ కేంద్రలపై ప్రత్యేక దృష్టి..

చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

కామారెడ్డి రూరల్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా అంగన్వాడీ కేంద్రంతో పాటు చిన్నమల్లారెడ్డి, క్యాసంపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ పద్మజ గురువారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక పర్యవేక్షణ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న అన్నప్రాసన, శ్రీమంతం కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారి ఎదుగుదలను పరిశీలించారు. పిల్లల్లో ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య విషయంలో అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

గర్భిణులు పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలి

గర్భిణులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. గర్భధారణ సమయంలో సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ఉదయం 9 గంటలకే పిల్లలను కేంద్రాలకు తీసుకురావాలి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూపర్వైజర్ పద్మజ స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు చిన్నారులను వారి ఇళ్ల నుంచి అంగన్వాడీ కేంద్రాలకు తీసుకురావాలని, సాయంత్రం కేంద్రం ముగిసిన తర్వాత తిరిగి వారి ఇళ్ల వద్ద సురక్షితంగా చేర్చాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 9 గంటలకే కేంద్రాలను ప్రారంభించి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగించాలని ఆదేశించారు.



ప్రభుత్వం అందించే ప్రతి వస్తువు చిన్నారులకు చేరాలి

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ వంటలు తయారుచేసి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ప్రతి వస్తువును అర్హులైన చిన్నారులకు తప్పనిసరిగా అందజేయాలని స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, ప్రభుత్వ నిబంధనలు పాటించకపోయినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాదులని, వాటి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పద్మజ సూచించారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ, టీచర్ సుకన్యతో పాటు ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం-ఏజేఏవై సర్వేకు ఇస్రోజివాడి ఎంపిక

గ్రామాభివృద్ధికి బాటలు వేసేలా సర్వే.

మూడు రోజుల పాటు ఇంటింటి వివరాల సేకరణ

కామారెడ్డి రూరల్, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పీఎం–ఏజేఏవై () పథకం సర్వేలో అవకాశం లభించడం పట్ల గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వరుసగా మూడు రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబాల వివరాలను సేకరించారు. సర్వేలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు తదితర వివరాలను నమోదు చేశారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ఉపసర్పంచ్ సిద్ధం స్వామి తెలిపారు. సర్వేలో ఇంకా ఎవరి వివరాలైనా నమోదు కాకపోతే వారు గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు లేదా కారోబార్



రాకేష్‌ను సంప్రదించాలని సూచించారు. మిగిలిపోయిన కుటుంబాల వివరాలను కూడా సేకరించి సర్వేను పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ఈ కార్యక్రమానికి ప్రతి కుటుంబం సహకరించాలని సర్పంచ్,



ఉపసర్పంచ్ కోరారు. వర్డ్ సభ్యులు దుబ్బాక సంతోష్
ఈ సర్వే కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు నవనీత, మాధవీలత, చంద్రకళ, లింగం, భరత్వాజ్, శ్రీనివాస్, సంగీత, దేవలక్ష్మి, శోభ, ఆశా వర్కర్లు సిద్ధం సావిత్రి, కొత్త కల్పన, భాగ్యలక్ష్మి, కృప, రాణి, జీపీ సిబ్బంది లింగం, రాజయ్య, మల్లయ్య, మల్లేష్, గ్రామస్థులు దుబ్బాక రాజయ్య, మదాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావంతో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన



క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించిన ఏఈఓ దేవేంద్ర

కామారెడ్డి రూరల్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) ఎల్నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం, భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) దేవేంద్ర శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించిన ఆయన, వరి పంట ఎండిపోవడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్న పరిస్థితిని గమనించారు. రైతుల నుంచి పంట నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించారు. అనంతరం ఏఈఓ దేవేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు సాగు విధానంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక పంటల సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు తక్కువ సమయంలో దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకుంటే ఆర్థిక నష్టాలను కొంతమేర తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ వ్యవసాయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ కానుకంటి చిన్న సాయిలు గ్రామ రైతులు రాజమణి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావంతో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన



క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించిన ఏఈఓ ప్రతిమా


కామారెడ్డి రూరల్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) ఎల్నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం, భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కామారెడ్డి మండలం శబ్దిపూర్ గూడెం గ్రామంలో నీటి లభ్యత లేక ఎండిపోయిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ప్రతిమా శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించిన ఆమె, వరి పంట ఎండిపోవడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్న పరిస్థితిని గమనించారు. రైతుల నుంచి పంట నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించారు.అనంతరం ఏఈఓ ఫాతిమా మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు సాగు విధానంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక పంటల సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు తక్కువ సమయంలో దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకుంటే ఆర్థిక నష్టాలను కొంతమేర తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ వ్యవసాయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక

మండల విద్యాశాఖ అధికారి యూసుఫ్ వెల్లడి

సదాశివనగర్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం పద్మాజివాడి ఎక్స్ రోడ్డు శ్రీ సాయి విజ్ఞాన్ స్కూల్ పాఠశాలలో సదాశివనగర్ జోనల్ వస్తాయి కబడ్డీ అండర్ 14 అండర్ 17 బాలబాలికల ఎంపికలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి యూసుఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సదాశివనగర్ కబడ్డీ జోనల్ స్థాయి ఎంపిక పోటీల లొ ఎంపికైన బాల బాలికలు నేడు నిర్వహించే కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలలో సదాశివనగర్ జోన్ తరపున క్రీడాకారులు ఆడనున్నారు. సదాశివనగర్ జోనుకు సంబంధించిన మండలాలు సదాశివనగర్ రామారెడ్డి మాచారెడ్డి మరియు పలవంచ మండలాలకు చెందిన ఎంపికైన క్రీడాకారులు సదాశివనగర్ జోన్ తరపున ఆడనున్నారు అన్నారు. కామారెడ్డి జిల్లాస్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్ నేడు పెద్ద కొడప్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యార్థులు సదాశివనగర్ జోన్ తరపున ఆడనున్నారు. ఈ ఎంపికలు వ్యాయామ ఉపాధ్యాయులు నయాబ్ రసూల్, హనుమంత్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. శ్రీనివాస్. మహేష్. అశోక్. విజయలక్ష్మి. సంధ్య. అస్మా బేగం. న్యాయ నిర్దేతలుగా వ్యవహరించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి. పాఠశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్. వేమ ఉపాధ్యాయుడు రామ్ సింగ్. ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.






‘రామాయణ’పై మహేష్ బాబు ప్రశంసలు.. ‘వారణాసి’లో శ్రీరాముడిగా ఎలా కనిపిస్తారోనని చర్చ..!

సూపర్ స్టార్ మహేష్ బాబు తాజాగా ‘రామాయణం’ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. రణబీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కించిన ఈ భారీ పౌరాణిక చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి స్పందనను సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్స్, నటీనటుల అభినయం, భారీ నిర్మాణ విలువలపై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటికే దర్శకులు ఎస్.ఎస్. రాజమౌళి, అట్లీ వంటి పలువురు ఈ చిత్రాన్ని మెచ్చుకోగా.. తాజాగా మహేష్ బాబు కూడా తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ‘రామాయణ’ పార్ట్-1 సినిమా చూసిన మహేష్ బాబు.. చిత్ర బృందాన్ని అభినందిస్తూ ప్రత్యేకంగా పోస్ట్ చేశారు. చిన్నప్పటి నుంచి వింటూ పెరిగిన పురాణ గాథను ఇంత అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవిల నటన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇంత భారీ స్థాయిలో సినిమాను నిర్మించడానికి కృషి చేసిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితీష్ తివారీలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ‘రామాయణ’ చిత్ర బృందం మొత్తం అభినందనలకు అర్హులని మహేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే మహేష్ బాబు చేసిన ఈ పోస్ట్ ఇప్పుడు ఆయన తదుపరి చిత్రం ‘వారణాసి’ గురించి కూడా చర్చకు దారితీసింది. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న ఈ భారీ చిత్రం సోషియో ఫాంటసీ, టైమ్ ట్రావెల్, మైథలాజికల్ అంశాల కలయికతో రూపొందుతోంది. ఇందులో రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ అత్యంత కీలకంగా ఉండనుంది. ఈ చిత్రంలో మహేష్ బాబు తొలిసారిగా శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నారు. దాదాపు 20 నిమిషాల పాటు సాగే రామాయణ ఘట్టం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ప్రచారం జరుగుతోంది. రాముడి పాత్ర కోసం మహేష్ ప్రత్యేకంగా సిద్ధమవుతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. మహేష్ బాబును శ్రీరాముడి పాత్రలో చూపించేందుకు రాజమౌళి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. లుక్ టెస్ట్ సమయంలో మహేష్‌ను రాముడి గెటప్‌లో చూసి తాను ఆశ్చర్యపోయానని గతంలో రాజమౌళి వెల్లడించారు. దీంతో ‘వారణాసి’లో మహేష్ రాముడి అవతారంలో ఎలా కనిపిస్తారనే ఆసక్తి అభిమానుల్లో మరింత పెరిగింది.ఇక ‘రామాయణం’ సినిమాలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో, మహేష్ బాబు రాముడి పాత్రలో ఎలా మెప్పిస్తారనే చర్చ మొదలైంది. ఇద్దరు స్టార్ హీరోలు ఒకే పౌరాణిక పాత్రలో కనిపించనుండటంతో అభిమానులు ఈ రెండు చిత్రాలపై ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు.

విజయ్ సేతుపతికి అరుదైన గౌరవం.. తొలి భారతీయ నటుడిగా ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేదికపై చరిత్ర!




తమిళ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి మరో అరుదైన ఘనతను సొంతం చేసుకోబోతున్నారు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను మెప్పిస్తున్న ఆయన ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినీ ప్రతిభకు ప్రతినిధిగా నిలవబోతున్నారు. ప్రతిష్ఠాత్మక 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేడుకలో అవార్డు ప్రెజెంటర్‌గా వ్యవహరించే అవకాశం విజయ్ సేతుపతికి దక్కింది. ఈ ఘనత సాధించనున్న తొలి భారతీయ నటుడిగా ఆయన చరిత్ర సృష్టించబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా టెలివిజన్ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులు, సాంకేతిక నిపుణులను గుర్తిస్తూ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డులను అందిస్తారు. ఈ ఏడాది 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేడుక నవంబర్ 23, 2026న న్యూయార్క్‌లో జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖులు పాల్గొనే ఈ వేడుకలో అవార్డులు అందించే ప్రెజెంటర్లలో విజయ్ సేతుపతి కూడా ఉండనున్నారు. భారతీయ నటుడికి ఇలాంటి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు దక్కడం సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. గతంలో బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా 2016లో జరిగిన 68వ ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డుల వేడుకలో హాలీవుడ్ నటుడు టామ్ హిడిల్‌స్టన్‌తో కలిసి అవార్డును అందించారు. అయితే ప్రైమ్‌టైమ్ ఎమ్మీ, ఇంటర్నేషనల్ ఎమ్మీ రెండూ వేర్వేరు అవార్డుల వేడుకలు. ఇప్పుడు విజయ్ సేతుపతికి ఇంటర్నేషనల్ ఎమ్మీ వేదికపై ప్రెజెంటర్‌గా అవకాశం రావడం ప్రత్యేకతను సంతరించుకుంది.

సూర్య ‘సీన్’ ఓటీటీ రిలీజ్ టైం ఫిక్స్ నెట్‌ఫ్లిక్స్‌లో ఎప్పటి నుంచి స్ట్రీమింగ్ కానుందంటే!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య మరోసారి పోలీస్ ఆఫీసర్ పాత్రలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ ‘సీన్’ దీపావళి కానుకగా నవంబర్ 6న థియేటర్లలో విడుదలైంది. ‘ఆవేశం’ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు జిత్తు మాధవన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. చాలా కాలం తర్వాత సూర్య పోలీస్ అధికారిగా కనిపిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. థియేటర్లలో విడుదలైన ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీపై అభిమానులు ఆరా తీస్తున్నారు. ‘సీన్’ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. సాధారణంగా థియేటర్లలో విడుదలైన సినిమాలు నాలుగు నుంచి ఆరు వారాల తర్వాత ఓటీటీలోకి వస్తున్నాయి. ఇదే విధానాన్ని అనుసరిస్తే ‘సీన్’ సినిమా డిసెంబర్‌లో డిజిటల్ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా డిసెంబర్ మొదటి వారం లేదా మూడో వారంలో స్ట్రీమింగ్ కావచ్చని అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే ఓటీటీ విడుదల తేదీపై నెట్‌ఫ్లిక్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. థియేటర్లలో సినిమా ప్రదర్శన, ప్రేక్షకుల స్పందనను బట్టి విడుదల తేదీలో మార్పులు ఉండవచ్చు. ఈ సినిమాలో సూర్యకు జోడీగా నజ్రియా నజీమ్ నటించారు. వీరిద్దరి కలయిక సినిమాపై ప్రత్యేక ఆసక్తిని పెంచింది. అంతేకాకుండా నస్లేన్, లాల్, ఆనందరాజ్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సుశిన్ శ్యామ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్, జగరమ్ స్టూడియోస్ బ్యానర్లపై సూర్య, జ్యోతిక సంయుక్తంగా నిర్మించారు. యాక్షన్‌తో పాటు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అంశాలను మేళవించి దర్శకుడు ఈ సినిమాను రూపొందించారు. సీన్ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ సినిమాలో సూర్య ఇన్బరాజ్ అనే పోలీస్ అధికారిగా కనిపించారు. పోలీస్ శాఖలో మంచి పేరు, గుర్తింపు సంపాదించుకున్న ఇన్బరాజ్ కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల తన ఉద్యోగానికి రాజీనామా చేస్తాడు. అయితే గతంలో ఆయన పరిష్కరించకుండా వదిలేసిన ఒక కేసు మరోసారి తెరపైకి వస్తుంది. దీంతో ఆ కేసును ఎలాగైనా పరిష్కరించాలని ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి ఎదురవుతుంది.ఈ నేపథ్యంలో ఇన్బరాజ్ మరోసారి కేసు దర్యాప్తులోకి దిగాల్సి వస్తుంది. అయితే ఈసారి ఆయనకు ఎదురయ్యే పరిస్థితులు అంత సులభంగా ఉండవు. సమస్యాత్మకమైన, గందరగోళమైన ఓ పోలీస్ బృందంతో కలిసి దర్యాప్తు కొనసాగించాల్సి వస్తుంది. గతంలో పరిష్కారం కాని ఆ కేసు వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? పాత కేసుకు, ఇప్పుడు ఎదురైన పరిణామాలకు ఉన్న సంబంధం ఏంటి? మంచి పేరున్న సిన్సియర్ పోలీస్ అధికారి ఇన్బరాజ్ ఉద్యోగానికి ఎందుకు రాజీనామా చేశాడు? చివరకు ఈ కేసును ఎలా పరిష్కరించాడు? అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉండనుంది.



బాలయ్య ‘దాదా’లో క్రేజీ ఐటెం సాంగ్.. థమన్ ఈసారి కూడా మాస్ బీట్‌తో దుమ్ములేపనున్నాడా?



నందమూరి నటసింహం బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ‘దాదా’ ఒకటి. గతంలో బాలయ్యతో ‘వీరసింహారెడ్డి’ వంటి విజయవంతమైన చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు గోపీచంద్ మలినేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్ణయించిన సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్ర బృందం కష్టపడుతోంది. మరోవైపు ఈ సినిమాకు సంగీతం అందిస్తున్న ఎస్.ఎస్. థమన్ విషయంలోనూ అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలో ఓ అదిరిపోయే ఐటెం సాంగ్ ఉండబోతుందనే ప్రచారం సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. బాలకృష్ణ, థమన్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన పాటలు, నేపథ్య సంగీతం అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బాలయ్య మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా థమన్ అందించే బాణీలు థియేటర్లలో అభిమానులతో విజిల్స్ వేయిస్తుంటాయి. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాల్లో పాటలు మంచి ఆదరణ పొందడంతో ‘దాదా’పై కూడా సంగీతం విషయంలో అంచనాలు పెరిగాయి. ఇప్పటికే బాలకృష్ణ సినిమాల్లో ఐటెం సాంగ్స్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా థమన్ అందించే బీట్స్ ఈ పాటలకు మరింత ఊపునిస్తుంటాయి. ఇప్పుడు ‘దాదా’ సినిమాలో కూడా ఓ ప్రత్యేకమైన ఐటెం సాంగ్ ఉండబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ పాట కోసం థమన్ అదిరిపోయే మాస్ బీట్స్ సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రత్యేక పాటలో బాలయ్యతో కలిసి స్టెప్పులు వేసే బ్యూటీ ఎవరనే విషయం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతంలో బాలయ్య సినిమాల్లో ప్రత్యేక పాటలు చేసిన హీరోయిన్ల తరహాలో ఈసారి కూడా ఓ క్రేజీ హీరోయిన్‌ను తీసుకురాబోతున్నారా? అనే చర్చ జరుగుతోంది. అయితే ఈ పాటలో నటించబోయే హీరోయిన్ ఎవరు? పాట చిత్రీకరణ ఎప్పుడు జరగనుంది? అనే విషయాలపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తోంది. బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, ఎమోషన్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు అంచనాలు ఉన్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967